సాక్షి
ప్రకాశం

మంగళవారం, 7, మే, 2024



పెనుగాలుల బీభత్సం
కంభంలో సోమవారం వీచిన పెనుగాలులు వర్షానికి అరటి తోటలు నేలకొరిగాయి. రూ.70 నుంచి రూ.80 లక్షల వరకు నష్టం వాటిల్లింది. - 8లో..



రాష్ట్రంలో సంక్షేమ విప్లవం
పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అమలు చేశారని దర్శి వైఎస్సార్ సీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. - 8లో..

వాతావరణం
గరిష్టం/కనిష్టం 44/29
వాతావరణం ఉక్కపోతగా ఉంటుంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. అక్కడక్కడా చిరుజల్లులు పడవచ్చు.

న్యూస్‌రీల్

ఎన్నికల నిర్వహణలో లోపాలు లేకుండా చూసుకోవాలి

● కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

దర్శి: ఎన్నికల నిర్వహణలో లోపాలు లేకుండా చూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ సూచించారు. దర్శిలో బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం సందర్శించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు మంచి నీటి సదుపాయం, మెడికల్ క్యాంప్, మొబైల్ ఫోన్స్ డిపాజిట్ శిబిరం, టెంట్లు, కుర్చీలు ఇతర సదుపాయాలను పరిశీలించారు. ఎండలకు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేసి ఆర్వో లోకేశ్వరరావును అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ మే 13వ తేదీ జరిగే ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు చేశామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పోలింగ్ సజావుగా జరిగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.

ఓటు వేసిన జేసీ గోపాలకృష్ణ



ఒంగోలు అర్బన్: జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోణంకి సోమవారం ఒంగోలులోని కేంద్రియ విద్యాలయంలో తన పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకుని పోలింగ్ కేంద్రంలో వేశారు. జాయింట్ కలెక్టర్ ఓటు శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో ఉంది. అయితే జిల్లాలో ఎన్నికల విధుల్లో ఉండటంతో ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉండి మన జిల్లాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతో కేంద్రియ విద్యాలయంలో జాయింట్ కలెక్టర్ తన ఓటును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

● పరిశీలించిన ఒంగోలు పార్లమెంట్ పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్

ఒంగోలు సబర్బన్: సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను ఒంగోలు పార్లమెంట్ పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్ సోమవారం పరిశీలించారు. ఈ మేరకు ఒంగోలు నగరంలోని పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంతో పాటు భాగ్యనగర్‌లోని కేంద్రియ విద్యాలయంలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని, టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను, టంగుటూరు మండలం పొందూరు హైస్కూలులోని పోలింగ్ కేంద్రాలను కూడా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతుల కల్పన, ఇతర అంశాలను పరిశీలించారు. ఆయన వెంట ఒంగోలు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఓ), ఒంగోలు ఆర్డీఓ సుబ్బారెడ్డి ఉన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకూ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగరాదని అధికారులకు సూచించారు. పోలింగ్ సిబ్బందికి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. అబ్జర్వర్‌తో పాటు సింగరాయకొండ సీఐ రంగనాథ్‌తో పాటు ఇతర అధికారులు ఉన్నారు.



‘స్వామి సత్య’ం.. దోపిడీ పర్వం



అక్రమార్జనే ధ్యేయంగా బుసకొడుతున్న ‘కట్టల’ పాములు

- కొండపిని పిండేస్తున్న టీడీపీ ఎమ్మెల్యే డోలా, దామచర్ల సత్య
- నియోజకవర్గ అభివృద్ధిపై శ్రద్ధ శూన్యం.. ప్రజా ధనం దోపిడీకే ప్రాధాన్యం
- టీడీపీ జమానాలో పాలేరు, ముసి నదుల్లో ఇసుక దందా
- నీరు–చెట్టు పథకం నిధుల్లో రూ.20 కోట్లు ‘స్వామి’ హుండీలోకి..
- కామేపల్లి–జమ్ములపాలెం రోడ్డు కాంట్రాక్టర్‌ను బెదిరించి రూ.4 కోట్లు స్వాహా
- పాలేరు నదిపై వంతెన పనులు ప్రారంభించక ముందే కాంట్రాక్టర్‌ను పిండి రూ.కోటి వసూలు
- పేదలకు మరుగుదొడ్లు నిర్మించకుండానే దొంగ బిల్లులతో నిధులు దిగమింగిన వైనం
- కొణిజేడు, మర్లపాడు, కందులూరు, యరజర్ల కొండల్లో యథేచ్ఛగా గ్రావెల్ అక్రమ రవాణా

సాక్షి నెట్‌వర్క్ : పేరుకే అతను ఎం.ఎల్.ఏ.. తన బాస్ ఎంత చెబితే అంత..! ఏ ఫైల్ మీద కావాలంటే ఆ ఫైల్‌పై క్షణాల్లో సంతకం చేసేంత ‘స్వామి’ భక్తి. టీడీపీ జమానాలో కొండపి నియోజకవర్గంలో దొంగల ద్వయం స్వామి, సత్య సాగించిన దోపిడీ బహిరంగ రహస్యం. ఇసుకను దోచేసి.. భూములు కాజేసి.. పనులు చేయకుండానే కాంట్రాక్టర్లను లూటీ చేసి కోట్లాది రూపాయలు దిగమింగిన ఈ ‘కట్టల’ పాములు ఎన్నికల వేళ మళ్లీ బుసకొడుతున్నాయి. అభివృద్ధిని విస్మరించి అవినీతిని కళ్లెం లేని గుర్రంలా దౌడు తీయించిన సయామీ కవలలు స్వామి, సత్య అధికారం కోసం అర్రులు చాస్తున్నారు.

కాంట్రాక్టర్లకు శఠగోపం

☛ జరుగుమల్లి మండలం కామేపల్లి నుంచి కొండపి మీదుగా టంగుటూరు మండలంలోని జమ్ములపాలెం వరకు రహదారి పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే స్వామి, టీడీపీ నేత దామచర్ల సత్య ఇద్దరూ బెదిరించి రూ.4 కోట్లు ముడుపులు తీసుకున్నారు. అప్పట్లో ఈ విషయమై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌కు స్వామి, సత్య ద్వయానికి బెడిసికొట్టి తమ అధినేత బాబు వద్ద పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు.

☛ టంగుటూరు నుంచి పాకల చుట్టుపక్కల ఉన్న ఉన్న ఆరు గ్రామాలకు వెళ్లె పాలేరు నదిపై వంతెన నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టరు నుంచి పనులు ప్రారంభం కాక ముందే స్వామి, సత్య ద్వయం కోటి రూపాయలు గుంజింది.

☛ టంగుటూరు మండలంలోని పొందూరు సమీపంలో ముసి నదిపై ఎత్తిపోతల పథకం కాంట్రాక్టర్ నుంచి ఎమ్మెల్యే స్వామి రూ.50 లక్షలు తీసుకున్న విషయం బయటకు పొక్కడంతో సంచలనం సృష్టించింది. జాతీయ రహదారి కాంట్రాక్టర్ నుంచి తీసుకున్న రూ.40 లక్షలతో తూర్పునాయుడుపాలెంలోని తన ఇంటిని స్వామి రీమోడల్ చేయించుకోవడం నియోజకవర్గంలో నేటికీ ఓ హాట్ టాపిక్.

ఇసుక దోచేసి.. రూ.కోట్లు పోగేసి..

టీడీపీ జమానాలో ఎమ్మెల్యే స్వామి, సత్య కనుసన్నల్లో భారీగా ఇసుక దందా నడిచింది. పాలేరు, ముసి, అట్లేరు నదుల్లో అక్రమంగా ఇసుక తవ్వకాలను ప్రోత్సహించడం ద్వారా సుమారు రూ.60 కోట్లకు పైగా పోగేశారు. టీడీపీ నాయకులతో నకిలీ బిల్లులు పెట్టి ఇసుకను బయట ప్రాంతాలకు రవాణా చేయడంపై అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలొచ్చాయి. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎస్సీలకు ప్రభుత్వం మంజూరు చేసిన భూముల్లోనూ యథేచ్ఛగా ఇసుక తవ్వేయడంతో వారు నోరెత్తి ప్రశ్నించలేని పరిస్థితి.

నీటి బొట్టు లేదు.. ఒక్క చెట్టూ లేదు నొక్కింది రూ.20 కోట్లు

కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాలల్లో నీరు–చెట్టు పథకం కింద పనులు చేపట్టేందుకు రూ.80 కోట్లకు పైగా ఖర్చు చేశారు. కూలీలతో చేయించాల్సిన ఈ పనులను నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ నాయకులు యంత్రాలతో చేపట్టారు. నీటి వనరుల సంరక్షణే ధ్యేయంగా పనులు చేపట్టగా.. ఒక్క చోటా చుక్క నీరు నిలిచిన దాఖలాల్లేవు. మొక్కలు నాటకుండానే బిల్లులు పెట్టి ఒక్కో నేత రూ.లక్షల్లోనే నొక్కేశారు. మొత్తం మీద నీరు–చెట్టు పనుల్లో టీడీపీ చోటా నాయకుల నుంచి ఎమ్మెల్యే స్వామి, సత్యకు రూ.20 కోట్లు ముట్టాయన్న ఆరోపణలున్నాయి.



మరుగుదొడ్ల నిర్మాణంలో స్వామి అవినీతిపై చెంబులతో ఆందోళన (ఫైల్)

పేదల మరుగుదొడ్లలో.. పొంగిన అవినీతి

స్వచ్ఛ భారత్ కింద 2014–19 మధ్య కేంద్ర ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన మరుగుదొడ్లు ఎమ్మెల్యే స్వామితోపాటు టీడీపీ నేతలకు కాసులు కురిపించాయి. ఎన్‌డీఏలో టీడీపీ భాగస్వామిగా ఉన్న ఆ సమయంలో అడిగేవారు లేరన్న తెగింపుతో భారీ అవినీతికి పాల్పడిన విషయం సాక్ష్యాధారాలతో సహా బయటపడింది. నియోజకవర్గంలో 15 వేల మంది పేదలకు మరుగుదొడ్లు మంజూరు చేయగా లబ్ధిదారులకు తెలియకుండానే టీడీపీ నేతలు బిల్లులు పెట్టుకుని ఏకంగా రూ.22 కోట్లు దోచేశారు. ఈ అవినీతి వ్యవహారంలో జన్మభూమి కమిటీలు ప్రధాన పాత్ర పోషించాయి. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీ నాయకుడు వరికూటి అశోక్‌బాబు.. మరుగుదొడ్ల నిధులు స్వామి స్వాహా చేశారని ఆధారాలు బయటపెట్టి ఆందోళనకు దిగడంతోపాటు పేదల సొమ్ము తిరిగిచ్చేయాలని డిమాండ్ చేయడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది

గ్రావెల్ అక్రమ రవాణా

టీడీపీ హయాంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న దామచర్ల జనార్దన్, కొండపి ఎమ్మెల్యే స్వామి అండదండలతో టంగుటూరు మండలం కొణిజేడు గ్రామానికి చెందిన నాయకుడు రామాగోపి కొణిజేడు, మర్లపాడు, కందులూరు, యరజర్ల గ్రామాల్లోని 520 ఎకరాల్లో గ్రావెల్ తొవ్వి కోట్ల రూపాయలు ఆర్జించారు. రెండు జేసీబీలు, 20 టిప్పర్లతో రోజూ 150 ట్రిప్పుల గ్రావెల్‌ను అక్రమంగా రవాణా చేశారు. గ్రావెల్ దందాలో సంపాదించిన సొమ్ములో ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య, దామచర్ల జనార్దన్‌కు కోట్లల్లో వాటాలు అందాయని టీడీపీ నాయకులే చెప్పడం గమనార్హం.

రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే



ప్రజలకు అభివాదం చేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి



47వ డివిజన్‌లో బాలినేని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

● ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు టౌన్/ఒంగోలు సెంట్రల్: రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే వస్తుందని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. నగరంలో 8, 46, 47 డివిజన్లు, ముక్తినూతలపాడు, బిలాల్‌నగర్‌లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరంలో సొంత ఇల్లు లేనివాళ్లు ఒక్కరూ ఉండకూడదన్న లక్ష్యంతో 25 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని, తొమ్మిది నెలల్లో లబ్ధిదారులందరికీ ఇళ్లు కట్టించి ఇస్తామని తెలిపారు. 8వ డివిజన్‌లో బొంతవారి వీధి నుంచి ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన తూర్పు క్రిస్టియన్ పాలెం, కాకతీయ నగర్, ధారావారికుంటలో తిరిగారు. ఐదేళ్లుగా తాను చేసిన అభివృద్ధి, తమ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను చూసి ఓట్లేయాలని అభ్యర్థించారు. కుల మతాలు, రాజకీయ పార్టీలు చూడలేదని, ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రయత్నించామని చెప్పారు. టీడీపీ నాయకుల తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుయుక్తులు చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కూటమికి ఓటమి తప్పదని తేల్చి చెప్పారు. ప్రజలకు మేలు చేసేవారమే కానీ వెన్నుపోటు పొడిచేవారం కాదన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై టీడీపీ దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో గత ఐదేళ్లలో రూ.4485 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. రూ. 231 కోట్లు వెచ్చించి ఇళ్ల పట్టాలు ఇచ్చామని, రూ. రూ.298 కోట్లతో విద్యుత్ పనులు చేపట్టామని, నగరంలో 20 పార్కులు అభివృద్ధి చేశామని తెలిపారు. మళ్లీ అధికారంలోకి వస్తే అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేస్తామన్నారు. కరోనా వలన రెండేళ్ల కాలం వృథాగా పోయినా మిగిలిన మూడేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం ఒక్క జగనన్నకే దక్కిందని నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు.

కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు కఠారి శంకర్, అగ్రోస్ కార్పొరేషన్ డైరెక్టర్ పురిణి ప్రభావతి, ఏఎంసీ చైర్మన్ కఠారి రామచంద్రరావు (చంద్రం), ఎంపీపీ మల్లికార్జునరెడ్డి, కార్పొరేటర్ ధనలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు తేళ్ల విక్టర్ పాల్, చావల శ్రీనివాసులు, కూతర్ల విజయభాస్కర్, ఇన్‌చార్జి చిట్టెం రెడ్డి శ్రీనివాస రెడ్డి, ఇప్పాల శివారెడ్డి ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్లు సీ సుబ్రహ్మణ్యం, పసుపులేటి ఏడుకొండలు, కాంతమ్మ, ముఖ్య నాయకులు పుల్లగుజ్జు వేణుమాధవ్ (బుజ్జి), అల్లూరయ్య, ఈ నరసింహారావు, సాదా నరసింహారావు, కొప్పోలు వెంకటేశ్వర్లు, దిలీప్‌కుమార్, కావేరి ఆనందరావు, మనోజ్ కుమార్, సీహెచ్ బాల మాలకొండయ్య, గోపి, సునీల్, హరి క్రిష్టా రెడ్డి, గాదె కోటిరెడ్డి, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం డైరెక్టర్ గోనుగుంట రజని, నాగూర్ మహేష్‌బాబు, రమేష్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ కే వెంకటప్రసాద్, సుదర్శన రావు, వేముల విజయ్, సుమన్, గోపిరెడ్డి నారాయణ రెడ్డి, చింటి, మార్క్, చెన్నయ్య, రసూల్, షేక్ ఆలీ, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పత్రా బంగారం, కన్వీనర్లు హెచ్ క్రాంతి కుమార్, తేళ్ల అవినాష్, ఏసుపాదం, దిలీప్, రాయపాటి అంకయ్య, వెంకటేశ్వర్లు, వినయ్‌కుమార్, చుంచు రామకృష్ణ, సాంబశివరావు, కట్టాగోపి, ప్రభాకర్, చంద్రశేఖరరెడ్డి, మన్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చెంచుల కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి సురేష్

ఇళ్ల స్థలాల మంజూరుకు కృషి

● మంత్రి ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: పేదల కాలనీల్లో రోడ్లు, కాలువలు వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేయటమే కాక పేదలకు అనుకూలమైన చోట ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హామీ ఇచ్చారు. మండలంలోని చెంచుల కాలనీ, కాటిపాపల కాలనీ, గుజ్జుల యలమందారెడ్డి నగర్‌లలో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ చెంచుల కాలనీలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి సహకరిస్తానని, తాగునీటి వసతి కల్పిస్తానని, అలాగే కాలనీవాసులు వ్యాపారాలు చేసుకునేందుకు బ్యాంకుల వద్ద నుంచి రుణాల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గుజ్జుల యలమందారెడ్డి నగర్‌లో పేదలకు ఇండస్ట్రియల్ స్థలంలో ఇళ్లపట్టాలు మంజూరుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కొండపి అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

టీపీ నగర్‌లో భారీ ర్యాలీ:

సోమరాజుపల్లి పంచాయతీ టీపీ నగర్‌లో సోమవారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో మంత్రి సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాలయం, శివాలయం, పోలేరమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు యన్నాబత్తిన చిన్నా, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, షేక్ కరీం, షేక్ నౌషాద్‌బాషా, షేక్ నియాజ్, మాజీ ఏఎంసీ చైర్మన్ రాపూరి ప్రభావతి, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్, మసనం వెంకట్రావు, షేక్ అబిల్‌ఆలీ, షేక్ ఫిరోజ్, షేక్ కరిముల్లా, పఠాన్ రియాజ్, షేక్ జానీబాషా, షేక్ జిలానీబాషా, పి శ్రీనివాసులరెడ్డి, షేక్ గౌస్ బాషా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం

● పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: పొరుగు జిల్లాల్లో ఓటు హక్కు ఉండి ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు ప్రత్యేకంగా ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో సోమవారం నుంచి ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఈ ప్రక్రియను పర్యవేక్షించడంతో పాటు పోలింగ్ కేంద్రంలో కల్పించిన మౌలిక వసతులు, హెల్ప్‌డెస్క్, మొబైల్ ఫోన్స్ డిపాజిట్ శిబిరం, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు వేల మంది ఉద్యోగులకుపైగా ఓటు వేసేందుకు కేంద్రీయ విద్యాలయంలో కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 13 గదులను ప్రత్యేకంగా ఓటింగ్‌కు కేటాయించామన్నారు. ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. సోమవారం నెల్లూరు జిల్లాలో ఓటు ఉన్న ఉద్యోగులు ఓటు వేయగా, మంగళవారం బాపట్ల జిల్లా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేస్తారన్నారు. బుధవారం ఈ రెండు జిల్లాలు కాకుండా మిగిలిన జిల్లాల ఓటింగ్ జరుగుతుందని తెలిపారు. సుమారు 120 నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు మన జిల్లాలో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. పోలైన ఓట్లను ఈ నెల 10వ తేదీ రాష్ట్ర స్థాయిలో ఛీఫ్ ఎలక్షన్ అధికారి కార్యాలయంలో సంబంధిత జిల్లాల వారీగా పరస్పరం బదిలీ చేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్‌తో పాటు డీఆర్‌ఓ శ్రీలత, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి విశ్వేశ్వరరావు, ఒంగోలు రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం డీఆర్‌ఆర్‌ఎం హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు.



ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజా సేవకు మరో అవకాశం ఇవ్వండి

● మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): ప్రజాసేవకు మరో అవకాశం ఇవ్వండని వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున కోరారు. సోమవారం మండలంలోని పుట్టచెరువుపాలెం, పిడతలపూడి, బూసరపల్లి, చిన్నరావిపాడు, పులికొండ, మైలవరం, బూదవాడ, మర్రిచెట్లపాలెం, యల్లయ్యనగర్, రాజుపాలెం, కమ్మంపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు వైఎస్సార్ సీపీకి పెద్దఎత్తున మద్దతు తెలుపుతూ మంత్రి మేరుగు నాగార్జునకు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం పుట్టచెరువుపాలెంలో మంత్రి మేరుగు మాట్లాడుతూ అభివృద్ధితో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నవరత్నాలు అందించామని తెలిపారు. ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, మళ్లీ అధికారంలోకి వస్తే అమలు చేసే మేనిఫెస్టోను ఓటర్లకు వివరించారు. అనంతరం బూసరపల్లి ఎస్సీ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కత్తి రమాదేవి రమణారెడ్డి పూల బొకేతో మంత్రి మేరుగు నాగార్జునకి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో ముందుగా అంబేడ్కర్ కాలనీలో డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి మంత్రి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రచార కార్యక్రమంలో మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ ఎస్సీలకు అగ్రపీఠం వేసింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనేని, వైఎస్ జగన్ సర్కారులోనే దళితులకు ఆత్మగౌరవం దక్కిందని అన్నారు. ఒకప్పుడు చంద్రబాబు దళితులంటే చిన్న చూపు చూసేవారని, చులకనగా మాట్లాడేవారని, మీకెందుకు రాజకీయాలని దెప్పిపొడిచే వారన్నారు. సినిమాల్లో చూపించినట్లుగా అచ్చం అలాగే టీడీపీ పెత్తందార్లు ప్రవర్తించేవారని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో విభిన్నమైన పరిస్థితులు తెరపైకి వచ్చాయని, ఉద్దండులు చేపట్టిన స్థానాల్లో సైతం దళిత నేతలను కూర్చోబెట్టారన్నారు. అభివృద్ధి కోసం జగన్ ను మరోసారి ముఖ్యమంత్రి చేసే బాధ్యత మనమీద ఉందని, అందుకోసం సంతనూతలపాడు ఎమ్మెల్యేగా తనను, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్ ను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు జెడ్పీటీసీ వేమా శ్రీను, మేకల వీర రెడ్డి, శేషరెడ్డి, కూరాకుల రాఘవరెడ్డి, జీ ఓబుళరెడ్డి, దాసరి రమాదేవి లక్ష్మీ నారాయణ, పీ ఆంజనేయులు, నరసింహారావు, జీ తిరుపాలు, అహరోను, రమణమ్మ పాల్గొన్నారు.



బూసరపల్లి ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

రాజకీయ లబ్ధి కోసమే టీడీపీ విమర్శలు

● ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపై లిడ్ క్యాప్ ఛైర్మన్ కాకుమాను రాజశేఖర్


మాట్లాడుతున్న కాకుమాను రాజశేఖర్

ఒంగోలు: రాజకీయ లబ్ధి కోసమే ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపై టీడీపీ విమర్శలు చేస్తోందని, ప్రజలు గమనించాలని లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (లిడ్ క్యాప్) ఛైర్మన్ కాకుమాను రాజశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మాట్లాడారు. కేవలం ప్రజల్లో అయోమయాన్ని సృష్టించడం ద్వారా ప్రస్తుత ఎన్నికల్లో ఓట్ల కోసం టీడీపీ కుయుక్తులు పన్నుతోందన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్టు బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆ చట్టంపై ప్రశంసలు గుప్పించారని, ఆ చట్టానికి టీడీపీ కూడా ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. ఈ చట్టం కేంద్రంలోని నీతి ఆయోగ్ ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వ సిఫార్సులతో రూపొందిందన్నారు. భూ వివాదాలకు చెక్ పెట్టాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో రీ సర్వే కూడా జరుగుతోందన్నారు. నాడు భేష్ అన్న టీడీపీ.. నేడు రాద్ధాంతం చేయడంలో అంతరార్థాన్ని మేధావులు, విజ్ఞులు ప్రజలకు వివరించాలని కాకుమాను రాజశేఖర్ కోరారు. కేంద్ర ప్రభుత్వ సిఫార్సులతో రూపొందించిన చట్టాన్ని బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి విమర్శించడం వెనుక కుట్రను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూములిచ్చే వారే తప్ప ప్రజల భూములు కాజేసేందుకు కుట్ర పన్నేవారు కాదన్నారు. టీడీపీ వారు ఆ విధంగా ఆరోపించడం దారుణమన్నారు. పేద ప్రజలకు జగన్ 31 లక్షల ఇళ్లపట్టాలు పంపిణీ చేశారని, అమరావతి పేరుతో భూ దోపిడీకి పాల్పడింది ఎవరో కూడా ప్రజలు గమనించాలని అన్నారు. ప్రతి 40 సంవత్సరాలకు భూ సర్వే జరగడం ద్వారా వివాదాలకు చెక్ పడుతుందని, ల్యాండ్ టైట్లింగ్ యాక్టు అనేది ఇప్పటికే దాదాపు 50 దేశాలలో విజయవంతంగా అమలవుతుందని తెలిపారు. అందువలన టీడీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు ప్రస్తుత ఎన్నికల్లో ఆ పార్టీకి చరమగీతం పాడాలని కాకుమాను రాజశేఖర్ పిలుపునిచ్చారు.

యువికా యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాంకి మంగమూరు విద్యార్థి


దాసరి సాత్విక్

ఒంగోలు: యువికా యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాంకి మంగమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దాసరి సాత్విక్ (9వ తరగతి) ఎంపికయ్యాడు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నిర్వహించనున్న యంగ్ సైంటిస్ట్ శిక్షణకు ఈ విద్యార్థి ఎంపికయ్యాడు. ఈ నెల 13 నుంచి 24వ తేదీ వరకు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట, తిరుపతి జిల్లాలో నిర్వహించే శిక్షణకు హాజరవుతాడు. గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యతిస్తూ యువ విద్యార్థులకు స్పేస్ టెక్నాలజీ, స్పేస్ సైన్స్, స్పేస్ అప్లికేషన్‌పై ప్రాథమిక జ్ఞానాన్ని కల్పించేందుకు సైన్స్ అండ్ టెక్నాలజీలో అభివృద్ధి చెందుతున్న అంశాల గురించి యువతకు అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎంపికవడం ఆనందంగా ఉందని డీఈవో డి.సుభద్ర, ఉప విద్యాశాఖ అధికారి అనిత రోజ్ రాణి, పాఠశాల హెచ్‌ఎం బి.సుధాకర్‌రావు, సైన్స్ ఉపాధ్యాయులు రమేష్, అన్నపూర్ణలు సాత్విక్‌ను అభినందించారు.

రాష్ట్రంలో సంక్షేమ విప్లవం

● వైఎస్సార్ సీపీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి


బూచేపల్లి కుటుంబ సభ్యులకు స్వాగతం పలుకుతున్న నాయకులు, మహిళలు

తాళ్లూరు (ముండ్లమూరు): పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేసి వారి అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని వైఎస్సార్ సీపీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని శివరామపురం, కొత్రపాటివారిపాలెం గ్రామాల్లో సోమవారం ఉదయం ఆయన మన ఊరికి మన శివన్న ఎన్నికల ప్రచారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆయన సతీమణి నందినిలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలనే నేరుగా ఇంటికి చేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట కోసం ఎన్నో కష్టాలను, నష్టాలను ధైర్యంగా ఎదుర్కొని మనందరికీ అండగా నిలిచిన పోరాట యోధుడు జగనన్న అని తెలిపారు. వైఎస్సార్ సీపీ బీసీలకు వెన్నెముకగా నిలిచి రాజకీయ పదవుల్లో అధిక ప్రాధాన్యం ఇచ్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. రాష్ట్రంలో బీసీలకు వెన్నుదన్నుగా నిలిచే ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీనేనన్నారు. మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, అమ్మఒడి, వడ్డీ రాయితీ అందించినట్లు పేర్కొన్నారు. మళ్లీ జగనన్న ప్రభుత్వమే వస్తుందని, తాళ్లూరు మండల అభివృద్ధికి దోహదపడే మొగలిగుండాల రిజర్వాయర్ పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. శివరామపురం గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానన్నారు. డప్పు వాయిద్యాలు, గజమాలలు, హారతులతో అడుగడుగునా మహిళలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సర్పంచ్ బొడ్డు రాములు, ఎంపీటీసీ అనపర్తి చినపుల్లమ్మ యోహాన్, ప్రధాన నాయకులు మన్నం వెంకటేశ్వర్లు, శీలం వెంకటరెడ్డి, నిశంకం హనుమంతరావు, ఉప్పలపాటి బ్రహ్మయ్య, కొత్రపాటి విష్ణు, శతర్‌బాబు, సంగం ధర్మేంద్ర, పూరిమెట్ల మార్టిన్ లూథర్, అడకా సుబ్బారావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదనరెడ్డి, గోళ్లపాటి మోషే, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ ప్రభుదాసు, నాయకులు వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

పెనుగాలుల బీభత్సం


చిన్నకంభంలో నేలకొరిగిన అరటి తోటలు

కంభం: కంభంలో సోమవారం వీచిన పెనుగాలుల, వర్షానికి కంభం చెరువు ఆయకట్టు కింద ఉన్న అరటి తోటలు నేలకొరిగిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. చిన్నకంభం, పోరుమామిళ్లపల్లి, కంభం చెరువుకు వెళ్లే మార్గంలో 70 ఎకరాల్లో అరటి తోటలు పూర్తిగా నేలకొరిగిపోవడంతో సుమారు రూ.70 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు. నెలరోజుల్లో గెలలు కాపుకొస్తాయని ఆశగా ఎదురుచూస్తుండగా నేలకొరగడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఎకరాకు సుమారు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టారు. గాలులకు నేలకొరిగిన చెట్లను తొలగించి పొలాలను బాగు చేసుకోవాలంటే ఎకరాకు రూ.30 వేలుఖర్చవుతుందని వాపోతున్నారు.

గిద్దలూరు రూరల్: మండలంలో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షం కురిసింది. ఈదురుగాలులకు మండలంలోని ముండ్లపాడులో వెంకట నరసయ్య రైతుకు చెందిన 4 ఎకరాల అరటి తోట నేలమట్టమైంది. మామిడి తోటల్లో మామిడి కాయలు నేలరాలాయి.

జగనన్నది జనరంజక పాలన

● వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు


ప్రచార కార్యక్రమంలో అన్నా రాంబాబు, జంకె

పొదిలి: రాష్ట్రంలో సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజనక పాలన అందించారని వైఎస్సార్ సీపీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు. మండలంలోని మల్లవరం, కుంచేపల్లి, నడింపల్లి, ఉన్నగురవాయపాలెం, దాసరపల్లి, నందిపాలెం, కంభాలపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ ప్రజలకు చెప్పుకునేందుకు టీడీపీ నేతలకు ఏం లేదన్నారు. గత చంద్రబాబు పాలన, ప్రస్తుత జగనన్న పాలన ప్రజలంతా గమనించారని, రానున్న ఎన్నికల్లో మరోసారి టీడీపీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. 14 ఏళ్ల టీడీపీ అధికారంలో పొదిలికి ఏం చేయని చంద్రబాబు నాయుడు, రింగ్ రోడ్డు వేయిస్తాననటం విడ్డూరంగా ఉందన్నారు. తాగునీటి శాశ్వత పరిష్కారానికి జగనన్న రూ.50 కోట్లు మంజూరు చేయగా, పనులు జరుగుతున్న విషయం తెలుసుకోవాలన్నారు. జగనన్న ఎంత మేలు చేసింది రైతులకు తెలుసన్నారు. దాన్ని ఓర్చుకోలేక ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీఐఐసీ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ పూర్తయిన వెలిగొండ ప్రాజక్టును, తాము అధికారంలోకి వస్తే పూర్తి చేస్తామని చెప్పటం వింతగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టు ఊసే మర్చిపోయారన్నారు. జిల్లాలోని అన్ని సమస్యల పరిష్కారం కోసం కోట్లాది నిధులు మంజూరు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. నాడు నేడు నిధులతో పాఠశాలలు, వైద్యశాలలకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలని కోరారు. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, బీసీ సెల్ నాయకులు శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కార్యదర్శులు కేవీ రమణారెడ్డి, సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శులు జి.చెన్నారెడ్డి, జి.శ్రీనివాసులు, గ్రావణి వెంకటేశ్వర్లు, పేరం సుభాష్‌రెడ్డి, పేరం నాగిరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సాయి రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ దోర్నాల రమణారెడ్డి, పేరం నరసింహారెడ్డి, బజాజ్ రమణారెడ్డి, దోర్నాల చిన నారాయణరెడ్డి, కొష్టాలపల్లి చెంచిరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలంతా వైఎస్సార్ సీపీకి ఓటేయండి

● జమాయతుల్ ఉలేమా పెద్దల పిలుపు
● క్రాస్ ఓటింగ్ వద్దని సూచన
● అసెంబ్లీ, పార్లమెంట్ రెండు ఓట్లనూ ఫ్యాన్ గుర్తుకు వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటన


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉలేమా పెద్దలు

ఒంగోలు టౌన్: ప్రస్తుత ఎన్నికల్లో జిల్లాలోని ముస్లింలంతా వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని జమాయతుల్ ఉలేమా ప్రకాశం జిల్లా నాయకుడు మౌలానా అహమద్ షరీఫ్ పిలుపునిచ్చారు. ఒంగోలు నగరంలోని ఇస్లాంపేటలో కమ్యూనిటీ హాలులో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఉలేమా పెద్దలు మాట్లాడారు. ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి ఉలేమాల సమావేశంలో రానున్న ఎన్నికల్లో ముస్లింలు ఎవరికి ఓటేయాలన్న విషయంపై విస్తృత స్థాయిలో చర్చలు జరిగిన అనంతరం ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా ఓటు వేయాలని మత పెద్దలు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అసెంబ్లీ ఓటు వైఎస్సార్ సీపీకి వేసి పార్లమెంట్ ఓట్లు కాంగ్రెస్‌కు వేయడం లాంటి పొరపాటు చేయవద్దని సూచించారు. క్రాస్ ఓటింగ్ వలన ఎన్డీఏ కూటమికి లబ్ధిచేకూరే ప్రమాదముందన్నారు. అందువలన పొరపాటున కూడా క్రాస్ ఓటింగ్ వేయవద్దని చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంట్ రెండు ఓట్లూ వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకే వేయాలని తెలిపారు. ముస్లింలంతా తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎన్ని పనులున్నా ఓటు వేయడం మాత్రం మరిచిపోద్దని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ముస్లింల రిజర్వేషన్లను కొనసాగిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం సమాజానికి మాట ఇచ్చారని, ఆయన ఇచ్చిన హామీని నెరవేరుస్తారన్న నమ్మకం ఉందని హాఫీజ్ సమీవుల్లా చెప్పారు. 4 శాతం రిజర్వేషన్ల వలన ఎంతో మంది ముస్లింల బిడ్డలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని, రిజర్వేషన్ల వలన ముస్లిం సమాజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ముస్లింలకు రిజర్వేషన్లు రెండో ప్రాణమన్నారు. ఈ ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవని, ముస్లింలకు మాత్రమే కాకుండా దేశానికి కూడా కీలకమని మౌలానా అబ్దుల్ రహీం ఖాన్ చెప్పారు. ఎన్డీఏకి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్‌లోని ముస్లింలు వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయాలని సూచించారు. జమాయతుల్ ఉలేమా జిల్లా ప్రెసిడెంట్ మౌలానా సయ్యద్ రఫీ ఖాస్మిం సాహెబ్, ప్రధాన కార్యదర్శి హాఫీజ్ సయ్యద్ ఆసిఫ్, మౌలానా పఠాన్ హనీఫ్ ఖాన్, మౌలానా ఇక్బాల్ సాహెబ్, హాఫీజ్ గులాం రసూల్ సాహెబ్ పాల్గొన్నారు.

బాలినేనిని గెలిపించాలి...

వైఎస్సార్ సీపీ తరఫున ఒంగోలు అసెంబ్లీకి పోటీచేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ముస్లింలకు ఉలేమా పెద్దలు పిలుపునిచ్చారు. జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాల్లో కూడా వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓట్లేయాలని, అసెంబ్లీ, ఎంపీ రెండు ఓట్లనూ ఫ్యాన్ గుర్తుకే వేయాలని చెప్పారు.

జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత నాది

● ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి


చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న డాక్టర్ కనకదుర్గ

మార్కాపురం: జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి హామీ ఇచ్చారు. ఆయన సోమవారం శ్రీశైలం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యురాలు, కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో మార్కాపురం అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబును, ఎంపీగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని జగనన్న పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు నేరుగా అందాయన్నారు. మార్కాపురం పట్టణ పరిధిలోని కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులంతా కలిసికట్టుగా వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. డాక్టర్ కనకదుర్గ డాక్టర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆమె వెంట రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డి ఉన్నారు.

వైఎస్సార్ సీపీ వెన్నంటే బీసీలు

● సామాజిక, రాజకీయంగా ఎదిగేందుకు లభిస్తున్న ప్రోత్సాహం
● టీడీపీ హయాంలో బీసీలకు అందించిన చెప్పుకోదగ్గ పథకం ఒక్కటీ లేదు
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు


మాట్లాడుతున్న లాకా వెంగళరావు

ఒంగోలు: వైఎస్సార్ సీపీ వెన్నంటే బీసీలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు బీసీలకు చెప్పుకోదగ్గ ఒక్క పథకాన్ని కూడా చేయలేదన్నారు. కానీ గత 5 ఏళ్లగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకాల్లోను బీసీలకు లబ్ధి చేకూరుతోందన్నారు. శ్రీకృష్ణదేవరాయలు కాలంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, నాడు నవరత్నాలు రాశులుగా పోసి అమ్మేవారన్నారు. నేడు రాష్ట్రంలో ప్రజలు కూడా ఆ విధంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నవరత్నాలు తీసుకొచ్చిందన్నారు. అయితే ఈ పథకాల అమలు ఇష్టం లేని టీడీపీ పచ్చకుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. బీసీలు రాజకీయంగా కూడా ఎదగాలనే ఉద్దేశంతోనే 5 ఎంపీ సీట్లు, 11 ఎంఎల్‌సీ సీట్లను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బీసీలకు కేటాయించిందన్నారు. యాదవ సంఘ నాయకుడు బొట్ల రామారావు మాట్లాడుతూ తిరుపతి వెంకటేశ్వరస్వామి తొలి దర్శనం, పూజ ఆచారాలు, సన్నిధి యాదవులు నిర్వహించేవారని, కానీ దానిని చంద్రబాబు నాయుడు పక్కన పెట్టేస్తే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దానిని మళ్లీ అమలులోకి తీసుకొచ్చి యాదవుల మనోభావాలను కాపాడారన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు మాట్లాడుతూ బాలినేని శ్రీనివాసరెడ్డి బీసీలకు ఆరామ క్షేత్రాలు, గోపాలనగరం వద్ద అన్ని కులాలకు మరో ఆరామ క్షేత్రంకు స్థలాలు కేటాయించి నిర్మాణాలకు సహకరిస్తున్నారని, అటువంటి మంచి మనస్సు ఉన్న వ్యక్తిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ నాయకులు కటారి ప్రసాద్, యాదవ సంఘం నాయకులు చావలి శివప్రసాద్, యాదవ సంఘం నాయకురాలు రావులపల్లి ధనలక్ష్మి యాదవ్, శ్రీకృష్ణ ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు కుట్టుబోయిన కోటియాదవ్, 17వ డివిజన్ కార్పొరేటర్ నాగం శేషగిరిరావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఫణిదపు సుధాకర్, రామారావు సిద్ధాంతి, కృష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ తిర్లిక శ్రీనివాసరావు, బీసీ నాయకులు పిగిలి శ్రీను, ప్రముఖ న్యాయవాది యర్రాకుల శ్రీనివాసరావు యాదవ్, జె.రవి, కాకాని అయ్యప్పర, మోదుకూరి నాగేశ్వరరావు, గొనసపూడి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మూకల కవ్వింపు

● ఓటమి భయంతో స్వామి, సత్య అనుచరుల దుశ్చర్య
● వైఎస్సార్ సీపీ కార్యకర్తలను రెచ్చగొట్టేందుకు యత్నం
● వైఎస్సార్ సీపీ ర్యాలీలోకి టీడీపీ ప్రచార రథం
● సంయమనం పాటించిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు


వైఎస్సార్ సీపీ కార్యకర్తల మధ్య టీడీపీ ప్రచార రథం ఉంచి రెచ్చగొడుతున్న దృశ్యం

టంగుటూరు: ఓటమి భయం టీడీపీ నేతలను వెంటాడుతోంది. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఎలాగోలా వైఎస్సార్ సీపీ కార్యకర్తలను రెచ్చగొట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే..మండలంలోని మల్లవరప్పాడులో పల్లె పల్లెకు సిద్ధం ఎన్నికల ప్రచారానికి వైఎస్సార్ సీపీ నాయకుడు గవదకట్ల వెంకీ ఆధ్వర్యంలో 200 మంది వైఎస్సార్ సీపీ కార్యకర్తలు తూర్పునాయుడుపాలెం కోనేరు వద్దకు మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను ఆహ్వానించారు. అయితే వైఎస్సార్ సీపీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్చుకోలేని డోలా స్వామి, దామచర్ల సత్య అనుచరులు పాతూరి వెంకటేశ్వర్లు, కసుకుర్తి మాధవ, దామచర్ల పిచ్చన్న, టీడీపీ బలపరిచిన సర్పంచ్ తలపనేని రవి, మరో 15 మంది టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి స్వామికి చెందిన ప్రచార రథాన్ని వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఉన్న ప్రాంతానికి తీసుకువచ్చి రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారు. ప్రచార రథంలో వైఎస్సార్ సీపీ వ్యతిరేక పాటలను పెద్ద శబ్దంతో పెట్టి వైఎస్సార్ సీపీ కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. టీడీపీ నేతలు ఎంత బరితెగించినా వైఎస్సార్ సీపీ శ్రేణులు సంయమనం పాటించారు.

టీడీపీ ప్రచార రథంలో కర్రలు

కాగా టీడీపీ ప్రచార రథంలో కర్రలు, రాళ్లు కూడా ఉన్నాయి. పథకం ప్రకారమే గొడవ పెట్టుకొని దాడి చేయాలన్న ఉద్దేశంతో రెచ్చగొట్టేలా ప్రయత్నించారని వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య కనుసన్నల్లోనే ఇదంతా సాగిందంటున్నారు. ఈ తతంగం పోలీసులు ఎదుటే జరుగుతున్నా వారు ఏం చేయకుండా మిన్నకుండిపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

శిద్దా ఇంట్లోకి చొరబడింది మైనర్లు

● పథకం సూత్రధారీ మైనరే...
● ముగ్గురూ పదో తరగతి విద్యార్థులే
● వివరాలు వెల్లడించిన ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, పక్కన ఏఎస్పీ, డీఎస్పీ

ఒంగోలు సబర్బన్: మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నాయకుడు శిద్దా రాఘవరావు ఇంట్లో గత నెల 26న జరిగిన ఘటనలో నిందితులను పోలీసులు గుర్తించారు. ఇంట్లోకి చొరబడి వాచ్‌మన్‌పై దాడి చేసింది మైనర్లుగా గుర్తించారు. దాడిలో ఇద్దరు పాల్గొనగా.. మరొకరు ఈ ఘటనకు సూత్రధారి. ఈ ముగ్గురు నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. ఈ మేరకు ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. నగరంలోని లాయరుపేటలో నివాసముంటున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఇంట్లోకి గోడ దూకి అక్రమంగా ప్రవేశించిన దుండగులు వాచ్‌మన్‌పై దాడి చేసి వారి వద్ద తెచ్చుకున్న కత్తితో దాశారు. వాచ్‌మన్ కేకలు వేయడంతో సెల్లార్‌లోనే ఉన్న శిద్దా రాఘవరావు గన్‌మన్ మోహన్ అక్కడకు రావడంతో దుండగలు ప్రహరీ దూకి పరారయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 10 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఒక లేఖను ఇంట్లోకి విసిరారు. ఇంటి చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో ఆ వ్యక్తిని గుర్తించారు. ఆ లెటర్‌లో రూ.7 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో అతన్ని అదుపులోనికి తీసుకొని విచారించి ఇంట్లోకి చొరబడిన ఇద్దరినీ అరెస్టు చేసినట్లు వెల్లడించారు. అయితే ముగ్గురు నిందితులు మైనర్లు కావడంతో పేర్లు వెల్లడించలేమన్నారు. ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకొని శిద్దా కుటుంబానికి భద్రత పెంచినట్లు తెలిపారు. జిల్లాలోని వీఐపీలకు కూడా భద్రత పెంచుతామన్నారు. పిల్లలను చదివిస్తున్నామని అనుకుంటున్న తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలన్నారు. కేసును త్వరగా ఛేదించిన జిల్లా అడిషనల్ ఎస్పీ(క్రైమ్స్) ఎస్వీ శ్రీధరరావును ప్రత్యేకంగా అభినందించారు. ఒంగోలు వన్‌టౌన్ సీఐ ఎం.లక్ష్మణ్‌తో పాటు ఈ కేసును ఛేదించిన అందరినీ అభినందిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

118 మద్యం క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం

ఒంగోలు సబర్బన్: నగరంలోని పాత గుంటూరు రోడ్డులో అనధికారికంగా అమ్ముతున్న మద్యాన్ని సోమవారం పట్టుకున్నారు. ఎస్‌ఈబీ సీఐ సూర్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. పాత గుంటూరు రోడ్డులో తనిఖీలు చేస్తుండగా రవిప్రియ మాల్ ఎదురుగా రోడ్డు పక్కన మద్యం కలిగి ఉన్న పూసల రామకృష్ణను అదుపులోకి తీసుకున్నారు. అతనికి మద్యాన్ని విక్రయించి సహకరిస్తున్న జీఆర్‌ఓ (08094)మద్యం షాపులో పనిచేస్తున్న సూపర్‌వైజర్ మిరియం బాలాజీని కూడా అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 118 మద్యం క్వార్టర్ బాటిళ్లు కూడా స్వాధీనం చేసుకుని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచామన్నారు. తనిఖీల్లో ఎస్‌ఈబీ ఎస్సై సీహెచ్ గీత, హెచ్‌సీ ఎంవీ కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.




పొన్నలూరు మండలం భోగనంపాడు గ్రామ సచివాలయం


జరుగుమల్లి మండలం నర్సింగోలులో నిర్మించిన డిజిటల్ లైబ్రరీ

ఊరూవాడా సంక్షేమం అభివృద్ధి ఆహ్వానం

సింగరాయకొండ(మర్రిపూడి): విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. నాడు–నేడుతో సరికొత్త రూపు సంతరించుకున్న ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, మెరుగుపడిన మౌలిక వసతులతో కొండపి నియోజకవర్గంలోని పల్లెలు స్వాగతం పలుకుతున్నాయి. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు రూ.1935 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేయడంతో పల్లెల రూపు మారి, పేదల జీవన ప్రమాణాలు మరింత మెరుగయ్యాయి.


సింగరాయకొండలోని వైఎస్సార్ అగ్రీ ల్యాబ్


సింగరాయకొండ : బింగినపల్లి రెడ్డి బజారులో నిర్మించిన కాలువ

పక్కాగా ప్రభుత్వ భవనాలు

- నియోజకవర్గంలో 89 గ్రామ సచివాలయాల నిర్మాణానికి రూ.35.60 కోట్ల నిధులు మంజూరు చేసింది. 57 భవనాలు పూర్తికాగా, 22 వివిధ దశల్లో ఉన్నాయి. 10 భవనాల నిర్మాణం కోర్టు కేసుల కారణంగా నిలిచింది.
- 9 నూతన భవనాల నిర్మాణానికి ఒక కోటి 21 లక్షల 50 వేల రూపాయల నిధులు మంజూరు కాగా 8 భవనాలు నిర్మాణ దశలో ఉండగా ఒక భవనం ఇంకా నిర్మాణం ప్రారంభం కాలేదు.
- 43 డిజిటల్ లైబ్రరీలకు 6.88 కోట్లు, 74 మిల్క్ సెంటర్ల నిర్మాణానికి 13.07 కోట్లు మంజూరు కాగా పనులు వివిధ దశల్లో ఉన్నాయి.
- 77 హెల్త్ సెంటర్ల ఏర్పాటుకు రూ.16 కోట్లు మంజూరు కాగా వీటిలో 26 భవనాలు పూర్తయ్యాయి. 42 సెంటర్లు వివిధ దశల్లో ఉండగా, కోర్టు కేసుల కారణంగా 9 ప్రారంభం కాలేదు.

తాగునీటి సమస్య పరిష్కారం

నియోజకవర్గంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిధులు రూ.70 కోట్లతో ఇంటింటికీ మంచినీటి కుళాయి అందించేందుకు 270 పనులు చేపట్టారు. సింగరాయకొండ మండలంలోని ఏడు గ్రామాల్లో రూ.6.30 కోట్ల రూర్బన్ నిధులతో ఆరు ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైపులైన్ నిర్మించారు.


సింగరాయకొండ : సోమరాజుపల్లిలో రక్షిత నీటి పథకం


సింగరాయకొండ : సుందరంగా కలికవాయ ప్రాథమికోన్నత పాఠశాల

నాడు-నేడుతో స్కూళ్లకు కొత్త కళ

నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలు 304 ఉండగా నాడు–నేడు ఫేజ్–1, 2లో 233 పాఠశాలలను రూ.18.70 కోట్లతో అభివృద్ధి చేశారు. స్కూళ్లలో అత్యాధునిక వసతులు కల్పించి, మెరుగైన విద్య బోధిస్తుండటంతో 2019లో 21,203గా ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 23,500కు చేరింది.


సింగరాయకొండ : కలికవాయ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ బోధన


జరుగుమల్లి మండలం కె బిట్రగుంట విద్యుత్ సబ్‌స్టేషన్

నాణ్యమైన విద్యుత్

విద్యుత్ సమస్య పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంతో టంగుటూరు మండలం కొణిజేడులో రూ.3.50 కోట్లతో, జరుగుమల్లి మండలం కె.బిట్రగుంటలో కోటి రూపాయలతో 33/11 కేవీ సబ్‌స్టేషన్లు నిర్మించారు. కొండపిలో నూతన సెక్షన్ ఆఫీసు నిర్మాణానికి రూ.20 లక్షలు ఖర్చు చేశారు. అలాగే పాత విద్యుత్ లైన్లు, స్తంభాలు తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు.


జరుగుమల్లి-కామేపల్లి నూతన రహదారి


సింగరాయకొండ- పాకల నూతన రోడ్డు

రహదారుల అభివృద్ధి

నియోజకవర్గంలో పలు గ్రామీణ రహదారుల అభివృద్ధికి సుమారు రూ.4 కోట్లు ఖర్చు చేశారు. సింగరాయకొండ మండలంలో రూ.1.50 కోట్లు, మర్రిపూడి నుంచి పృథులగిరి వరకు సుమారు 10.50 కిలోమీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి 8.50 కోట్లతో రోడ్డు నిర్మిస్తున్నారు.


మర్రిపూడి మండలం పృథులగిరి కొండ వరకు రూ.8.50 కోట్లతో నిర్మిస్తున్న రహదారి


నూతనంగా నిర్మించిన ఊళ్లపాలెం-బింగినపల్లి రోడ్డు

ఆస్పత్రులకు మహర్దశ

కొండపి 30 పడకల ఆస్పత్రిలో రూ.1.35 కోట్లతో ఆపరేషన్ థియేటర్ నిర్మించారు. మర్రిపూడి మండలం కాకర్ల పంచాయతీలో రూ.1.70 కోట్లతో నూతన భవనం, మర్రిపూడి ఆస్పత్రిలో రూ.20 లక్షలతో సీసీరోడ్లు, మీటింగ్ హాలు, తాగునీటి వసతి, జరుగుమల్లి మండల కామేపల్లి ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో రూ.1.69 కోట్లతో నూతన భవన నిర్మాణం, సింగరాయకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో రూ.50 లక్షలతో నాడు–నేడు కింద సీసీ రోడ్ల నిర్మాణం, మౌలిక వసతులు కల్పించారు.


సింగరాయకొండ-3 వైఎస్సార్ హెల్త్ సెంటర్


మర్రిపూడి మండలం ధర్మవరంలో బల్క్ మిల్క్ సెంటర్


సింగరాయకొండ ఆర్టీసీ బస్టాండులో నూతనంగా నిర్మించిన ప్లాట్‌ఫారాలు

రైతులకు సమగ్ర సేవలు

రైతులు, మత్స్యకారులకు సమగ్ర సేవలు అందించేందుకుగాను 90 రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.19.62 కోట్లు మంజూరు చేసింది. 36 ఆర్బీకేలు ప్రారంభం కాగా, 54 ఆర్బీకేల నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. సింగరాయకొండలోని ఏఎంసీ యార్డు ఆవరణలో రూ.1.50 కోట్లతో ఏర్పాటు చేసిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్ రైతులకు మెరుగైన సేవలందిస్తోంది.


మర్రిపూడి మండలం కూచిపూడి ఆర్బీకే

ఇతర అభివృద్ధి పనులు

- నియోజకవర్గంలో రూ.19.72 కోట్లతో మురుగు కాల్వలు నిర్మించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద మంజూరైన 5.45 కోట్లతో 129 డ్రెయినేజీలు కొత్తగా ఏర్పాటు చేశారు.
- సింగరాయకొండ బస్టాండ్‌లో 4 అదనపు ప్లాట్‌ఫాంలు, మరుగుదొడ్ల నిర్మాణం, లోతట్టు ప్రాంతాన్ని మెరక చేసేందుకు రూ.90 లక్షలు ఖర్చు చేశారు.
- నియోజకవర్గంలో జగనన్న కాలనీల్లో 6,782 మందికి స్థలం కేటాయించేందుకు భూసేకరణ, గృహాల నిమిత్తం రూ.185.04 కోట్లు మంజూరు చేసింది.

కొండపి నియోజకవర్గంలో సంక్షేమ పథకాల లబ్ధి వివరాలు

పథకం	లబ్ధిదారులు	అందించిన నగదు(రూ.కోట్లలో)
అమ్మ ఒడి	29,360	127.93
విద్యాదీవెన	19,949	46.16
వసతి దీవెన	15,960	27.05
రైతు భరోసా	41,323	195.06
ఉచిత పంట బీమా	9,082	58.37
పంట రుణాలు(0%)	6,620	2.07
ఇన్‌పుట్ సబ్సిడీ	5,764	8.84
పెన్షన్ కానుక	48,515	628.08
చేయూత	18,003	83.26
ఆసరా	55,928	178.22
వైఎస్సార్ సున్నా వడ్డీ	68,242	35.92
కాపునేస్తం	1,895	7.67
ఈబీసీ నేస్తం	6,721	18.00
ఆరోగ్యశ్రీ	10,396	49.75
ఆరోగ్య ఆసరా	6,893	7.09
ఇంటినిర్మాణం(డీబీటీ)	4,108	53.33
వైఎస్సార్ బీమా	757	12.07
వాహనమిత్ర	1,394	3.90
మత్స్యకార భరోసా	2,467	7.23
కళ్యాణమస్తు, షాదీతోఫా	209	1.18
జగనన్న చేదోడు	2,119	3.17
తెల్లరేషన్‌కార్డులకు కోవిడ్ సాయం	73,452	13.93
నేతన్న నేస్తం	14	0.11
జగనన్న తోడు వడ్డీ	6,096	1.47
రైస్ కార్డులు	51,847	93.26
మొత్తం	4,87,114	1,663.12
నాన్ డీబీటీ పథకాల లబ్ధి		
జగనన్న తోడు	9,863	18.48
జగనన్న గోరుముద్ద	15,701	16.26
సంపూర్ణ పోషణ	16,508	30.56
ఇళ్ల స్థలాలు (భూసేకరణ)	6,782	185.04
విద్యా కానుక	16,448	10.56
ట్యాబ్‌లు	3,020	6.13
జగనన్న కంటి వెలుగు	3,112	4.47
మొత్తం	71,434	271.50

గంగపుత్రులకు అభయం.. హార్బర్ తథ్యం



మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- ఉదారంగా డీజిల్ సబ్సిడీ, ప్రమాద బీమా, రుణాల మంజూరు
- గడిచిన 58 నెలల్లో సంక్షేమ పథకాల రూపంలో రూ.446.32 కోట్ల మేర లబ్ధి
- కొత్తపట్నం వద్ద ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తి
- 32 ఎకరాల భూమి, రూ.392 కోట్ల నగదు మంజూరు

ఒంగోలు సెంట్రల్: రాష్ట్రంలో 970 కి.మీ, జిల్లాలో 50 కి. మీ విస్తరించి ఉన్న సుదూర సముద్ర తీర ప్రాంతాన్ని ఆదాయ వనరుగా మార్చే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు జిల్లా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాయి. మత్స్యకారుల ఆకాంక్షలు, హామీలు నెరవేరుస్తూ, డిమాండ్లను పరిష్కరించడంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చూపిన చొరవ వారి జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరిచేందుకు దోహదం చేసింది. జిల్లాలో 46,885 వేల మందికి పైగా మత్స్యకారులకు గత 58 నెలలుగా సంక్షేమ పథకాల రూపంలో రూ.477.72 కోట్లకు పైగా నగదును రాష్ట్ర ప్రభుత్వం నేరుగా అందజేసింది.

మత్స్యకారుల పడవలకు లీటరుకు రూ.9 సబ్సిడీతో డీజిల్, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల బీమా, కేసీసీ కార్డుల ద్వారా రుణాలు అందించింది. కోస్టల్ మండలాల్లోని గ్రామ సచివాలయాల్లో ఫిషరీస్ అసిస్టెంట్లను నియమించి ఆక్వా రైతులతోపాటు మత్స్యకారులకు సేవలందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే 50 ఏళ్లు దాటిన మత్స్యకారులకు నెలనెలా ఠంచనుగా పింఛను అందిస్తూ ఆర్థిక భరోసా కల్పించింది. అర్హులైన మత్స్యకారులకు కొద్ది నెలల క్రితం రూ.20 లక్షల విలువ చేసే ఇన్సులేటెడ్ వాహనాలు మంజూరు చేసింది.

జగన్ వచ్చాకే మత్స్యకారులకు లబ్ధి



వైఎస్ జగన్ సీఎం అయిన వెంటనే మత్స్యకారుల భృతిని రూ.10 వేలకు పెంచారు. టీడీపీ ప్రభుత్వంలో వేట నిషేధమప్పుడు రూ.2 వేలు ఇచ్చారు. 2019 ఎన్నికల ముందు మరో రూ.2 వేలు పెంచారు. జగన్ మాత్రం ఒకేసారి రూ.10 వేలకు పెంచి మత్స్యకారుల దినోత్సం నాడు నగదు ఇవ్వడం సంతోషంగా ఉంది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని మేమంతా కోరుకుంటున్నాం.

– కోడూరి బ్రహ్మయ్య, స్వర్ణాంధ్ర పట్టపుపాలెం, మడనూరు(కొత్తపట్నం)

సక్రమంగా వేట నిషేధ భృతి



టీడీపీ ప్రభుత్వం ఉన్నపుడు మత్స్యకార భృతిని వేట విరామ సమయంలో కాకుండా వారికి ఇష్టం వచ్చినప్పుడు ఇచ్చేవారు. వేట నిషేధ సమయంలో ఇస్తే కదా మాకు కుటుంబం గడిచేది. అటువంటి ఆలోచన చేసింది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే. ఇచ్చిన మాట ప్రకారం ఐదేళ్లు మత్స్యకార భరోసా కింద రూ.10 వేలు ఇచ్చారు. సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం.

– వాయల శివకృష్ణ, మడనూరు(కొత్తపట్నం)

టీడీపీ జమానాలో దైన్యం

చంద్రబాబు హయాంలో వేట నిషేధ సమయంలో కేవలం 11,125 కుటుంబాలకే రూ.4 వేల చొప్పున రూ.6.3 కోట్లు అందించారు. విద్యుత్ సబ్సిడీ కూడా కేవలం 39,255 కనెక్షన్లకు రూ.14.06 కోట్లు అందించారు.

జగన్ పాలనలో క్షేమం

అయితే సీఎం వై ఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 46,882 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున రూ.46.88 కోట్లు అందించారు. జిల్లాలోని తీర ప్రాంతంలో 54,047 కనెక్షన్లకు విద్యుత్ సబ్సిడీ రూ.399.445 కోట్లు మంజూరు చేసింది. 1045 డీజిల్ బోట్లకు సబ్సిడీ కింద రూ.31.40 కోట్లు మంజూరు చేశారు.

హార్బర్‌కు టెండర్ ప్రక్రియ పూర్తి

బంగాళాఖాతంలో మెకనైజ్ట్ బోట్లతో వేటాడిన మత్స్య సంపదను ఒడ్డుకు చేర్చాలంటే జిల్లాలోని మత్స్యకారులు కృష్ణపట్నం, మచిలీపట్నం తీరాలకు చేరుకోవాల్సిన పరిస్థితి. అక్కడికి వెళ్లి బోట్లకు లంగరు వేయడం, మత్స్య సంపదను అమ్ముకోవడంలో వ్యయ ప్రయాసలకు గురవుతున్నారు. వారి కష్టాలను విన్న సీఎం వైఎస్ జగన్ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఏకంగా నాలుగు పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కొత్తపట్నం, చీరాల మండలం వాడరేవులో హార్బర్లు నిర్మించాలని నిర్ణయించారు.

జ్యుడీషియల్ ప్రివ్యూ అనంతరం పాలనాపరమైన అన్ని అనుమతులు మంజూరు చేయడంతో ఏపీ మారిటైమ్ బోర్డ్ టెండర్ల ప్రక్రియను సైతం పూర్తి చేసింది. కొత్తపట్నం సముద్రతీరంలో హార్బర్ నిర్మాణానికి అవసరమైన 32 ఎకరాల స్థలాన్ని ఏపీ మారిటైమ్ బోర్డ్‌కు జిల్లా రెవెన్యూ అధికారులు అప్పగించారు. రూ.392 కోట్లు వెచ్చించి నిర్మించనున్న ఈ హార్బర్ అందుబాటులోకి వస్తే జిల్లాలోని 38 వేల మందికి పైగా గంగ పుత్రులకు మేలు చేకూరుతుందని మత్స్యకార సంఘ నాయకులు పేర్కొంటున్నారు.

సముద్ర ప్రకాశం

తీరం పొడవు	50 కి.మీ
తీరం వెంట మండలాలు	5
మత్స్యకార గ్రామాలు	29
మత్స్యకార జనాభా	38,000
మెకనైజ్డ్ బోట్లు	1087
సంప్రదాయ తెప్పలు	385



ఓటు మీదే.. వేసేది మేమే!

- దళిత పల్లెలో మూడు దశాబ్దాలుగా టీడీపీ నేతల బరితెగింపు
- రామాయపాలెం దళితులు స్వేచ్ఛగా ఓటు వేయకుండా బెదిరింపులు
- నూతన పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని ఎన్నికల అధికారులు, పోలీసు శాఖకు దళితుల విజ్ఞప్తి


రామాయపాలెం దళిత కాలనీ

మర్రిపూడి: స్వేచ్ఛగా ఓటు వేయడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని అధికారులు ఉపన్యాసాలిస్తున్నారు. గ్రామాల్లో కవాతు చేస్తూ పోలీసులూ అదే చెబుతున్నారు. కానీ ఆ దళిత పల్లె స్వేచ్ఛగా ఓటేసి మూడు దశాబ్దాలవుతోంది. టీడీపీ నాయకుల బరితెగింపే అందుకు కారణం. 'ప్రత్యేక పోలింగ్ బూత్ పెట్టండి మా ఓటు మేమే వేస్తాం' అని ఎన్నికల అధికారులకు దళితులు చేసిన విజ్ఞప్తులూ బుట్టదాఖలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. మర్రిపూడి మండలంలోని రామాయపాలెం.. 800 మంది జనాభా కలిగిన ఈ గ్రామంలో 679 ఓట్లు ఉన్నాయి. అందులో మాదిగ సామాజికవర్గం ఓట్లు 250. ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్ నంబర్–14 ఏర్పాటు చేస్తారు. అయితే గడిచిన 30 ఏళ్లుగా దళితులు స్వేచ్ఛగా ఓటు వేసిన దాఖలాలు లేవు. రామాయపాలెంలో 400 ఓట్లు ఉన్న కమ్మ సామాజిక వర్గానిదే పెత్తనం కావడంతో టీడీపీకే ఓటు వేయాలని దళితులను బెదిరించడం పరిపాటిగా మారింది. గతంలో కాంగ్రెస్‌కు, ప్రస్తుతం వైఎస్సార్ సీపీకి మద్దతు పలికిన దళితులకు పాలు, మంచి నీరు నిలిపేసి ఇబ్బంది పెడుతున్నారు.

మాకే ఎదురు తిరుగుతారా..

వైఎస్సార్ సీపీ కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు మాదిగలు మద్దతు పలకడం టీడీపీ నేతలకు కంటగింపుగా మారింది. దీంతో గ్రామంలో 180 ఎకరాల బంజరు భూమి వేలంలో దళితులను పాల్గొన నివ్వకుండా టీడీపీ వర్గీయులు బెదిరించారు. ఎకరా రూ.10 వేలకు వేలంలో దక్కించుకుని అనుభవిస్తున్నారు. గ్రామంలోకి దళితులను రానివ్వకుండా, కూలీకి పిలవకుండా వేధిస్తున్నారు. ఎన్నిక ఏదైనా ఇవే పరిణామాలు పునరావృతం అవుతుండటంతో దళితులు ఓటు వేసేందుకు పోలింగ్ బూత్ వద్దకు వెళ్లేందుకూ జంకుతున్నారు.

ఈసారైనా ఓటేయనిస్తారా?

దళితవాడలో నూతన పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలంటూ గతంలో కలెక్టర్‌కు రెండుసార్లు వినతిపత్రం సమర్పించారు. 2014 ఎన్నికల్లో ఓటు వేయనివ్వకపోవడంతో అప్పటి కలెక్టర్ విజయకుమార్‌ను సంప్రదించగా పోలీస్ బలగాలను పంపారు. 10 ఓట్లు మాత్రమే వేయనిచ్చిన టీడీపీ నేతలు.. సీసీ కెమెరాలు తొలగించి మిగిలిన ఓట్లన్నీ సొంతగా వేసుకోవడం సంచలనం సృష్టించింది. టీడీపీ నేతల దాష్టీకానికి బెంబేలెత్తిన దళితులు తమ ఓటరు స్లిప్పులను ఏజెంట్ల చేతిలో పెట్టి వెనుదిరుగుతున్నారు. ఈసారైనా స్వేచ్ఛగా ఓటు వేయనిస్తారో లేదోనని దళిత పల్లెకు చెందిన మక్కెన శ్రీను, మక్కెన బ్రహ్మయ్య, కోండ్రు మోజెష్ తదితరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


అప్పటి కలెక్టర్ విజయకుమార్‌కు అర్జీ ఇస్తున్న రామాయపాలెం దళితులు(ఫైల్)